మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు పలువురి పరామర్శ

నల్లగొండ ప్రతినిధి, మే11(నమస్తే తెలంగాణ): దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్‌నాయక్ శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కనిలాల్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దాంతో కుమారుడు రవీంద్రకుమార్‌తో పాటు కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలిసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి కన్నిలాల్ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. రవీంద్రకుమార్, ఆయన కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భువనగిరి రోడ్‌షోలో ఉన్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి రవీంద్రకుమార్‌ను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. కనిలాల్ మృతికి సంతాపం ప్రకటించారు. జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగడి సునీత, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్‌కుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, నోముల భగత్, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నాయకులు ఒంటిద్దు నర్సింహారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో పాటు పలువురు రవీంద్రకుమార్‌ను ఫోన్‌లో పరామర్శించారు. కనిలాల్ భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు శనివారం రాత్రి స్వగ్రామం దేవరకొండ మండలం శేరిపల్లికి తరలించారు.

ఆదివారం ఉదయం 10 గంటలకు ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రతి ఓటరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకుడు కళ్యాణ్ కుమార్ దాస్

క్యాండిల్ వాక్‌ను ప్రారంభిస్తున్న కళ్యాణ్‌కుమార్‌దాస్, కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మే 11: ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు మక్కు వినియోగించుకునేలా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకుడు కళ్యాణ్ కుమార్ దాస్ పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన క్యాండిల్ వాక్‌ను ఆయన జండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్లాక్‌టవర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో గతంలో 61 నుండి 64 శాతం ఓటింగ్ నమోదైందని, ఈ సారి 80 నుంచి 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న వారంతా బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అంతకు ముందు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ చాంబర్‌లో సూర్యాపేట, నల్లగొండ కలెక్టర్ల ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

టీవీఎస్ షోరూమ్‌లో అగ్ని ప్రమాదం .. భారీగా ఆస్తినష్టం

టీవీఎస్ షోరూమ్‌లో ఎగిసిపడుతున్న మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

నీలగిరి, మే11 : నల్లగొండ పట్టణం హైదరాబాద్ రోడ్‌లోని శ్రీఎల్‌వీ మోటార్స్ టీవీఎస్ బైక్ షోరూంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,, షోరూంలో ఉదయం 10:30 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది. వాహనాల స్పేర్ పార్ట్స్ ఉంచే ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. మంటలు, పొగలో మహిళా ఉద్యోగి చిక్కుకోగా మిగిలిన సిబ్బంది అప్రమత్తమై అక్కడే ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలను వినియోగించి ఆమెను సురక్షితంగా బయటికి తీసుకు వచ్చారు. సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ షో రూమ్‌లో ప్లాస్టిక్ వస్తువులు, స్పేర్ పార్ట్స్, ప్యాక్ చేసే కార్టన్లు, ఆయిల్ డబ్బాలు, పరికరాలు ఉండడంతో మంటలు వేగంగా వ్యాప్తి చెందాయి. షోరూం ముందు భాగంలో ఉన్న పలు వాహనాలను సిబ్బంది హుటాహుటిన బయటికి తరలించారు. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో నకిరేకల్ నుంచి మరో ఫైరింజన్‌ను రప్పించి ఫైర్ సిబ్బంది మూడు గంటలు శ్రమపడి మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో షోరూమ్‌లోని కంప్యూటర్లు, వాహనాల పత్రాలు, స్పేర్ పార్ట్స్ పూర్తిగా కాలి పోయినట్లు సిబ్బంది తెలిపారు. జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి సందేశ్‌కుమార్, సహాయ అధికారి షణ్ముఖరావు, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ డానియల్‌కుమార్, ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతామని, షోరూం వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని డీఎస్పీ తెలిపారు.

పవన్ మోటర్స్‌లో కొత్త స్విఫ్ట్ కారు ప్రారంభం

కొత్త స్విఫ్ట్ కారును ఆవిష్కరిస్తున్న పవన్ మోటర్స్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి

నల్లగొండ రూరల్, మే 11 : నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లిలో గల మారుతీ సుజికీ పవన్ మోటర్స్ షోరూమ్‌లో కొత్త స్విఫ్ట్ కారును శనివారం పవన్ మోటర్స్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ అలీముద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతీ సుజుకీ కార్లు సాధారణ ప్రజలకు మంచి సర్వీస్‌తో అందుబాటులో ఉన్నాయన్నారు. కొత్త స్విఫ్ట్ కారు అధిక మైలేజీని ఇస్తుందని, కస్టమర్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని బేసిక్ మోడల్ నుంచి ఆరు ఎయిర్ బ్యాగ్‌ల వంటి సాఫ్ట్ ఫీచర్లను కలిగి ఉందని తెలిపారు. స్విఫ్ట్ కార్లు అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి అమ్మకాల్లో రికార్డ్ సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో పవన్ మోటర్స్ ఎండీ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి, ఏజీఎం సీతారాంరెడ్డి, సేల్స్ మేనేజర్ జానిపాషా, టీడీఎం సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను
భవనకర బిక్షం, S/o.యల్లయ్య, వృత్తి: Rtd. లైన్‌మెన్ (శ్రీనన్న కలం కవి)కి ఏ బాదర బంది లేని వధువు కావలెను. 34 గుంటల పొలం, సొంత ఇల్లు, బ్యాంక్ బ్యాలెన్స్ 6 లక్షలు కలిగిన వరుడికి వధువు కావలెను. గ్రా॥ మం॥. పెన్‌పహాడ్, సం॥ సెల్:6281586922, 7032364413.
NLG-

PLOT FOR SALE
★Narketpally 'Y'Junction 4Hi-way Homes Housing Venture, Launching offer@7900/- Suprise Gifts & koyyalgudem 5 lac 1 Gunta 8522014420
NT-340428

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

నకిరేకల్ : వల్లభాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ మాద ధనలక్ష్మి

గట్టుప్పల్ : మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

నకిరేకల్, మే 11 : ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేసిందని, అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్ అన్నారు. క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని వల్లభాపురంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయలేని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, నాయకులు మాద లక్ష్మీనారాయణ, భీమనబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని రామకృష్ణ, అంబటి శ్రీను, ఉడుగుల భిక్షం, తీర్పారి సైదులు, మొరుసు చలమంద పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు తోడుగా నిలిచింది బీఆర్ఎస్సే : జడ్పీటీసీ

గట్టుప్పల్, మే 11 : చేనేత కార్మికులకు తోడుగా నిలిచింది బీఆర్ఎస్సేనని జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించిన తీరును వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, ఎంపీటీసీ చెరిపల్లి భాస్కర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారి చంద్రయ్య, నాయుకులు పున్న కిశోర్, కర్నాటి అబ్బయ్య, జూలూరి పురుశోత్తం, మోదుగు శంకర్‌రెడ్డి, కర్నాటి వెంకటేశం, జలాలుద్దీన్, పెదగాని శ్రీను, నారని జగన్, గజవెల్లి లక్ష్మయ్య, నేలంటి వెంకటేశం, పున్న ఆనంద్, గుత్తి సంతోష్, పున్న చంద్రశేఖర్, పెదగాని శ్రీను పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ భవనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం కట్టంగూర్‌లో జడ్పీటీసీ తరాల బలరాములుతో పాటు , నాయకులు ప్రచారం నిర్వహించారు. నార్కట్‌పల్లి పట్టణంలో, చిట్యాలలోని 4వ వార్డులో, శాలిగౌరారం మండలం మాదారంలో, కేతేపల్లి మండలంలోని భీమారంలో, మర్రిగూడ మండలం మేటి చందాపురంలో ప్రచారం నిర్వహించారు. మునుగోడు మండలం కొరటికల్, జక్కలివారిగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కూతురు ఆరోని ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

కట్టంగూర్‌లో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిట్యాల : 4వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం : మాదారం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కేతేపల్లి : భీమారంలో క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ : మేటిచందాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు : జక్కలివారిగూడెంలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న క్యామ మల్లేశ్ కూతురు ఆరోని

బీఆర్ఎస్ గెలుపుతోనే ప్రజలకు మేలు

- ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారం, మే 11: ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో రైతులకు, ప్రజలకు మేలు జరుగాలంటే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ కోరారు. బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మజ్జిగ వెంకట్‌రెడ్డి, నాయకులు బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, అనుముల సుధాకర్‌రెడ్డి, దస్తగిరి, అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, సయ్యద్, పడిశల శేఖర్, నాగుల్‌మీరా, చింతకాయల యాదయ్య, శ్రీనివాస్, విజయ్, నాగయ్య, గోవర్ధన్, ఆంజనేయులు, చంద్రమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి : కొండూరు సత్యనారాయణ

నల్లగొండ, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని 3,18,19 వార్డుల్లోని పలు కాలనీల్లో కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మహిళా మాజీ జిల్లా అధ్యక్షురాలు మాలె శరణ్యారెడ్డి, పట్టణ నాయకులు కొంగరి సైదులు, నిమ్మనగోటి శ్రీనివాసు, మేడి నర్సింహ, కట్లకుట్ల పెద్దులు, పేర్ల అశోక్, ముశం దశరథ, యాదగిరి పాల్గొన్నారు. పట్టణంలోని 41వ వార్డులో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి ప్రచారం నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా ..

బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహింపేట గ్రామంలో , తిరుమలగిరి(సాగర్)లో పార్టీ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకుడు పాతులోతు రామకోటి ఆధ్వర్యంలో, కొండమల్లేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. మిర్యాలగూడలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్దార్థ ఇంటింటి ప్రచారం చేపట్టారు.

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని 41వ వార్డులో ప్రచారం చేస్తున్న కంచర్ల రమాదేవి

పీఏపల్లి : కారు గుర్తుకు ఓటు వేయాలని ఉపాధి కూలీలను కోరుతున్న బీఆర్ఎస్ బీసీసెల్ మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్

తిరుమలగిరి(సాగర్) : ఉపాధిహామీ కూలీను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : బంగారుగడ్డలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ : గూడూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జొన్నలగడ్డ రంగారెడ్డి

దామరచర్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడవిదేవులపల్లి : మొల్కచర్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి పట్టణంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నల్లగొండ : అమూల్య కాలనీలో ప్రచారం చేస్తున్న కొండూరు సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, మే11: పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ చందనా దీప్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసేలా బందోబస్తు నిర్వహించామని, ఓటర్లు మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ఎన్నికల బందోబస్తుకు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డీస్పీలు, 37 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలతో మొత్తం 3వేల మంది సిబ్బంది, 7 కంపెనీల కేంద్ర, ఐదు కంపెనీల రాష్ట్ర బలగాలతో కలిపి బందోబస్తు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా జిల్లాను 172 రూట్లుగా నిర్ణయించినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు ఐదుగురి కంటే ఎక్కువ మంది కలిసి తిరగరాదని పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం ఇతర వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సీవిజిల్ యాప్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

నల్లగొండలో వ్యక్తి దారుణ హత్య

నీలగిరి, మే11 : జిల్లా కేంద్రంలోని బీటీఎస్ ప్రాంతంలోని శ్రీనివాస కాలనీలో నివాసముంటున్న వ్యక్తి శనివారం దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన సయ్యద్ వలీ(40) 8 సంవత్సరాల క్రితం నల్లగొండకు వచ్చి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఐదేండ్ల క్రితం బీటీఎస్ ప్రాంతానికి చెందిన మహిళతో వివాహం జరుగగా వారికి పిల్లలు లేరు. కొద్ది రోజులుగా భార్యా భర్తల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. సయ్యద్ వలీ భార్య విషయాన్ని తమ బంధువులకు చెప్పింది. శనివారం ఆమె బంధువులైన రిజ్వాన్, నజీర్, సాజిద్ సయ్యద్ వలీ ఇంటి వద్దకు వెళ్లి అతడిని మందలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వారి మధ్య మాటా మాటా పెరగడంతో ముగ్గురు కలిసి సయ్యద్ వలీపై కర్రలతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

ముగిసిన ప్రచారం..

చివరి రోజు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోడ్‌షోలు, ర్యాలీలు

నల్లగొండ ప్రతినిధి, మే 11 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మైకులు మూగబోయాయి. ప్రచార వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కండువాలు, జెండాలు పక్కనపడ్డాయి. ఇన్నాళ్లు రణగొణ ధ్వనులతో హోరెత్తిన వీధుల్లో నిశ్శబ్దం ఆవరించింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. దాంతో చివరి రోజు భువనగిరి, నల్లగొండ లోక్‌సభ స్థానాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు రోడ్ షోలు, భారీ ర్యాలీలతో హల్‌చల్ చేశారు. ఇక ప్రచారం ముగియడంతో అభ్యర్థులంతా పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు. ఇన్నాళ్లు చేసిన ప్రచార ఫలితం రాబట్టే దిశగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం రేపటి పోలింగ్‌పై దృష్టి సారించింది. కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ పకడ్బందీ ఏర్పాట్లతో స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. ఆదివారం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రిని తీసుకుని సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. సోమవారం ఉదయం 7నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది.

హోరెత్తిన ప్రచారం

ఎన్నికల ప్రచారంలో చివరి రోజు శనివారం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలంతా ఎక్కడికక్కడే ప్రచార ర్యాలీలతో హోరెత్తించారు. భువనగిరి, నకిరేకల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షోలు నిర్వహించారు. అభ్యర్థితోపాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలతో సహా అన్నిచోట్ల బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ర్యాలీలు చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌కు మద్దతుగా నిలువాలని కోరారు. దాంతో ప్రజలు కూడా గతానికి, ఇప్పటికి పరిస్థితులను అంచనా వేస్తూ గతంలో జరిగిన పోరపాటును పునరావృతం కాకుండా బీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. సాగునీళ్లు ఇవ్వక, మంచినీళ్లు లేక, కరెంటు రాక పడుతున్న ఇబ్బందులతో రైతులంతా బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కేసీఆర్‌తో పాటు ఇతర ముఖ్య నేతల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించడం విశేషం. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు, ఆ పార్టీ శ్రేణులు చివరి రోజు ర్యాలీ నిర్వహించారు. ప్రచారం ముగియడంతో అందరూ ఇక అండర్ గ్రౌండ్ ఆపరేషన్లకు తెరలేపారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.

నేడు పోలింగ్ సామగ్రి పంపిణీ

సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ మొదలు కానుంది. ఇందుకోసం ఆదివారం పోలింగ్ సామగ్రితో సహా సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేయనున్నారు. సిబ్బంది ఇవ్వాళ ఉదయం ఏడు గంటల వరకే తమకు కేటాయించిన నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చారు. తర్వాత ఆయా రూట్ల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. సోమవారం ఉదయం ముందుగా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. నల్లగొండ లోక్‌సభ స్థానంలో 17